**RRDS GOVT. DEGREE COLLEGE, BHIMAVARAM, W.G.Dt, A.P**

(Affiliated to Adkavi Nannayya University, Rajamahendravaram)

Estd:1972 | Accredited by NAAC

08816-223458 | AISHE:C-24023

www.rrdsgdc.ac.in | gdcbhimavaram.jkc@gmail.com


# Anti Ragging Posters




Ragging is a CRIME
STOP
RAGGING
Anti-Ragging Helpline No.: 1800-180-5522 (Toll free)
Anti-Ragging E-mail : helpline@antiragging.net


Ragging-Free Campus
RAGGING
WARNING
Ragging is a crime


ZERO
Tolerance
to Ragging


ANTI-RAGGING
AWARENESS
06-08-2019
RRDS




## ర్యాగింగ్ సాంఘిక జాడ్యం



విశాలాంధ్ర - భీమవరం : ర్యాగింగ్ సాంఘిక జాడ్యమని దాన్ని సమాజాన్నుండి తరిమి కొట్టాలని ప్రముఖ విద్యావేత్త నందూరి సత్య నారాయణమూర్తి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆర్ఆర్డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని స్వీయా క్రమశిక్షణతో విద్య నభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. దేశ భవిష్యత యువత చేతుల్లో ఉందని మంచి పౌరుడుగా సమాజానికి తన సేవ లందించాలని ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ర్యాగింగ్‌పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలను వివరించి విద్యార్థుల బాధ్యతలను గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ సి.రవిశంకర్ మాట్లాడుతూ ర్యాగింగ్ రహిత కళాశాలగా పేరు తేవడంలో విద్యార్థులు భాగం పంచుకోవాలని ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్స్ మార్గదర్శకులుగా ఉండి స్ఫూర్తి నింపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి. అక్కిరాజు, స్వరూపరాణి, సత్యనారాయణ, నాగమణి, సుప్రజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సోదరభావంతో మెలగాలి




**ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వక్తలు**

భీమవరం: స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన న్యాయవాది నండూరి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ర్యాగింగ్ అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాలు, శాసనాలను వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సి.రవిశంకర్ మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే క్రమశిక్షణా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులంతా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి సాగాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు అక్కిరాజు, స్వరూపారాణి, సత్యనారాయణ, నాగమణి, సుప్రజ, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
Wed, 07 August 2019
https://epaper.sakshi.com/c/4224687

R.R.D.S. Govt. Degree College ★ Bhimavaram-2 (W.G.) ★

PRINCIPAL
R.R.D.S.Govt. Degree College
BHIMAVARAM-534 202